విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 30, మే 2025

# మద్దతు ధరలు పెంచామనడం హాస్యాస్పదం

**విశాలాంధ్ర-అనంతపురం** : మద్దతు ధరలు భారీగా పెంచామనడం హాస్యాస్పదంగా ఉందని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున గురువారం ఒక ప్రకటనలో ఈ విషయం తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2025 సంవత్సరం 26 ఖరీఫ్ సీజన్‌కు ప్రకటించిన మద్దతు ధరలు స్వామినాథన్ కమిషన్ సిఫారసులకు అనుగుణంగా లేవని వారికి క్వింటాకు 69 రూపాయలు పెంచి భారీగా పెంచామని ప్రకటించుకోవడం సరికదాన్నారు. కేంద్ర మంత్రివర్గం నిర్ణయించిన ప్రకారం వరి ధాన్యం క్వింటాకు రూ.2369కి చేరుతుందని స్వామినాథన్ కమిషన్ సిఫారసులకు అనుగుణంగా క్వింటాకు వరి ధాన్యం మద్దతు ధర కనీసం మూడు వేల రూపాయలకు పైగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంటల ఉత్పత్తులకు మద్దతు ధరలు సీ20 50శాతం ప్రకారం నిర్ణయించబడడం లేదన్నారు. పెరుగుతున్న వ్యవసాయ ఖర్చులకు అనుగుణంగా మద్దతు ధరలు నిర్ణయించి అమ లు చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమవుతుందన్నారు. 2010భ11 నుండి పంటలకు భారీగా మద్దతు ధరలు పెంచినట్లు చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. మద్దతు ధరలు లభించక నరేంద్ర మోడీ ప్రభుత్వ హయాంలో రూ.1.20 లక్షల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ప్రతిరోజు కనీసం 31 మంది రైతులు ఆత్మహత్యలకు గురవుతున్నారు అని పేర్కొన్నారు. నూటికి 58 శాతం మంది రైతులు అప్పుల ఊబి లోకి నెట్టబడ్డారన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం ప్రకటించిన మద్దతు ధరల జాబితాపై పునరాలోచన చేయాలని వరి ధాన్యానికి క్వింటాకు రూ.3వేలకు పైగా తగ్గకుండా మద్దతు ధర నిర్ణయించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చూస్తోందన్నారు. యంయస్.పి.కి. చట్టబద్ధత కల్పించాలని అప్పుల ఊబిలో ఉన్న రైతాంగాన్ని ఆదుకునేందుకు ఒక్క పర్యాయం రుణమాఫీ ప్రకటించాలని జులై 9న గ్రామీణ బంధు నిర్వహించినట్లు వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరల పెంపుకు ఒత్తిడి తేవాలని వరి ధాన్యానికి కింటాకు రూ.500 బోనస్ ప్రకటించి రైతంగానే ఆదుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

## కూడేరులో తాగునీటి ఇక్కట్లు

**విశాలాంధ్ర-కూడేరు:** మండల కేంద్రంలోని కూడేరు నందు గత 15 రోజుల నుండి కూడేరు గ్రామంలోని పలు కాలనీలలో నీరు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు, ఇందుకు కారణం పంచాయతీ మోటర్ బోర్లు ఎండిపోవడంతో నీటి ఇక్కట్లు ప్రజలకు తప్పడం లేదు. గత 15 రోజుల నుండి కూడేరు గ్రామపంచాయతీ సర్పంచ్ లలితమ్మ, వార్డు మెంబర్లు చొరవ తీసుకుని ప్రజలు ఇబ్బందులను నాలుగు ట్యాంకర్ల ద్వారా కాలనీలకు నీటి సరఫరా అందజేస్తున్నట్లు సర్పంచ్ లలితమ్మ విలేకరులకు తెలియజేశారు, ఈ విషయంపై ఆర్డబ్ల్యూఎస్ అధికారులు వెంటనే స్పందించి వెంటనే బోర్లు వేపించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు, ఇలాగే నీటితో సమస్య కొనసాగితే కూడేరు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

## అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి పొడిగింపు

**విశాలాంధ్ర-అనంతపురం:** జిల్లాలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని మరో మూడు నెలలపాటు పొడిగించడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈమేరకు సమాచార, పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ నుంచి నేడు జిల్లాకు సమాచారం అందిందన్నారు. ఈ నిర్ణయం మేరకు అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితిని జూన్ 01,2025 నుండి ఆగస్టు 31,2025 వరకు (లేదా) కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గాని ఏది ముందు జరిగితే అప్పటివరకు కార్డుల కాలపరిమితిని పొడిగించడం జరిగిందని పేర్కొన్నారు.

## ఇళ్ల స్థలాలకై ధర్నా

**విశాలాంధ్ర-అనంతపురం:** జూన్ 2 వతేదీన ఈ అంశాలపై రాష్ట్రవ్యాప్తంగా సీపీఐ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం సంయుక్తంగా ఎమ్మార్వో కార్యాలయాలవద్ద ధర్నా విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బి.కేశవరెడ్డి గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఎన్నికల మేనిఫెస్టోలో గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, నగర ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇంటి పట్టాలు ఇస్తూ ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షలు ఇస్తామని చెప్పడం జరిగిందన్నారు. ఇసుక, ఇనుము, సిమెంటు ధరలు పెరగడం వలన ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విషయాలపై రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి జూన్ 2న రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాలు నిర్వహించాలని సీపీఐ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీలు పిలుపుమేరకు అనంత జిల్లాలో పెద్ద ఎత్తున ధర్నా చేయడానికి కార్యాచరణ చేపట్టడం జరుగుతుందన్నారు.

# పశు వైద్యులు ఉన్నారా.. లేరా..!

- జీతాలు తీసుకొని ఉద్యోగాలకు డుమ్మా
- సిబ్బంది లేక అందని సేవలు
- మా ఇష్టం అంటున్న పశు వైద్య అధికారులు

**విశాలాంధ్ర-కణేకల్లు:** కణేకల్‌లోని కాలేజీ దగ్గర ఉన్న ప్రభుత్వ పశు వైద్యశాలలో మూగజీవాలకు సరైన పశువైద్యం అందడం లేదని పశువులకు సంబంధించిన వారు తెలిపారు. ఇక్కడ పశువులకు వైద్యం చేసేవారు లేనందున ప్రైవేటు వైద్యుల దగ్గరకు వెళుతున్నామని వందల రూపాయలు ఈ పశువుల ఆరోగ్యం కోసం ఖర్చు చేస్తున్నామని ఆవేదన వ్యక్తపరిచారు. ప్రభుత్వం వారు లక్షలు ఖర్చుపెట్టి ఇక్కడ పశు వైద్యశాల నియమిస్తే ఇందులో పనిచేసే డాక్టర్లు మాత్రం రావడం లేదు కానీ నెలసరి జీతాలు మాత్రం కరెక్టుగా తీసుకుంటున్నారు, ఇది ఏమని అడిగే నాధుడే లేడు వీరికి, మూడేళ్ల క్రితం బదిలీపై కనేకల్ ఏడీగా వచ్చిన నాగార్జున బాబు ఇక్కడ పనిచేయడం ఇష్టం లేక అతని సొంత జిల్లా ఒంగోలుకు వెళ్లిపోయారు. మూడేళ్లు తర్వాత కీలక పోస్టు ఎల్ ఎస్ ఏ లైవ్ టాక్ అసిస్టెంట్ పనిచేస్తున్న శివప్రసాద్ కూడా పెనుకొండకు వెళ్లిపోయారు. ఈ కనేకల్లో పశు మూగజీవాలకు సరైన వైద్యం అందడం లేదని అని ప్రజలు అడుగుతున్నారు, దీనికి సమాధానంగా ఇక్కడ ఈడీగా పనిచేస్తున్న డాక్టర్ నాగార్జున బాబుకు ఫోన్ చేసి వివరణగా అడగగా వారు మాకు సంబంధం లేదు, మేము కనేకల్ కు రాలేమని అని ఫోన్ లోనే సమాధానం చెప్పారు. ఇంకా దీనికి సంబంధించిన పై అధికారులే దీనికి సమాధానం చెప్పాలి, కనేకల్ మండలం చుట్టూ ఒక పశు వైద్యశాలకు సరైన వైద్యం సదుపాయం లేకపోవడం చాలా బాధాకరమైన విషయమని ఈ పశు వైద్యశాల ఇలాగే కొనసాగితే త్వరలోనే ఈ పశువైద్యశాలు కూడా మూసివేయాల్సి వస్తుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇకనైనా పై అధికారులు దీనిపైన స్పందించి చర్యలు తీసుకోవాలని వెంటనే కనేకల్‌లో పశు వైద్య సంబంధిత కొత్త డాక్టర్లను అటెండర్లను నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

# వ్యవసాయంలో సాంకేతికను అందిపుచ్చుకోవాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**

**విశాలాంధ్ర-అనంతపురం:** రైతులు వినూత్నంగా ఆలోచించి వ్యవసాయంలో సాంకేతికను అందిపుచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి పేర్కొన్నారు. గురువారం బుక్కరాయ సముద్రం మండలంలోని దెయ్యాలకుంటపల్లి, వెంకటాపురం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి వికసిత కృషి సంకల్ప అభియాన్ ప్రారంభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించుకోడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ మొదలైందని, ఖరీఫ్‌లో వేసుకున్న పంటలలో సాంకేతికత ఎలా వాడాలి, దాని నుంచి మంచి ఫలితాలు ఎలా తీసుకోవచ్చు, ఎరువులు సమతుల్యంగా వాడడం, రైతుకు కావాల్సిన యాంత్రికరణ సమాచారం, తదితర అంశాలపై ఈ కార్యక్రమం కింద రైతులతో శాస్త్రవేత్తలు నేరుగా సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశంలో 700 జిల్లాలలో 2,000 కంటే ఎక్కువ శాస్త్రీయ బృందాల భాగస్వామ్యం, నూతన సాంకేతికత మరియు ప్రభుత్వ పథకాలపై సమాచారం, రైతుల అభిప్రాయాలు, ఆవిష్కరణ డాక్యుమెంటేషన్ కోసం వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమం జూన్ 1వవారం వరకు ఉంటుందని, రోజుకు రెండు గ్రామాలలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తారన్నారు. ప్రైమరీ సెక్టార్ పరిధిలో వ్యవసాయ, ఉద్యాన, ఏపీ సీడ్స్, తదితర వ్యవసాయ అనుబంధ శాఖల పరిధిలో కొద్దిరోజుల కిందట ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళికపై సమావేశాలు ఏర్పాటు చేశామన్నారు. ఇప్పుడు వర్షం ముందస్తుగానే పడిందని, మళ్లీ మధ్యలో అంతరం ఇచ్చి జూన్ 1 వారం నుంచి వర్షం వస్తుందని, సకాలంలో వర్షం వస్తుందని ఆశిస్తున్నామన్నారు. పోయిన సారి 40శాతం ఎక్కువ పడిందని, ఈసారి 40 శాతం వరకు ఇప్పటికే ఎక్కువ ఉందని, వర్షం ఎక్కువగా రావడం వల్ల భూగర్భజలాలు పెరుగుతాయన్నారు. వర్షాధారం కింద పంటలు సాగు చేయడం వల్ల పంటలను నష్టపోవడం జరుగుతుందని, రైతుల వినూత్నంగా ఆలోచించి పంటల సాగు చేయాలన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు రైతుల వద్దకే వెళ్లి ఖరీఫ్ 2025 పంటల సాగులో రైతులు పాటించవలసిన మెలకువలు తెలియజేయడం జరుగుతుందని, రైతులు దీనిని గమనించాలన్నారు. జిల్లా యంత్రాంగం కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, కమాండ్ కంట్రోల్ రూమ్ గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని, కాల్ సెంటర్ కు కాల్ చేస్తే సమస్య తెలియజేస్తే సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అనంతరం వికసిత కృషి సంకల్ప అభియాన్, కిసాన్ సారధి పాంప్లెట్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి, ఇంచార్జి జిల్లా ఉద్యాన అధికారి, ప్రకృతి వ్యవసాయం డిపిఎంలు ఆయా శాఖల పరిధిలో అమలవుతున్న వివిధ ప్రభుత్వ పథకాలను, ఉపయోగాలను వివరించారు. అనంతరం రైతులకు భూసార పరీక్ష పత్రాలను జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, రెడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త మరియు హెడ్ ఎస్ఎన్.మహేశ్వరి, రెడ్డిపల్లి ప్రధాన శాస్త్రవేత్త డా.రాజన్న, శాస్త్రవేత్త డా.శశికళ, ఇంచార్జి జిల్లా ఉద్యాన అధికారి ఫిరోజ్ ఖాన్, ప్రకృతి వ్యవసాయం డిపిఎం లక్ష్మానాయక్, ఆత్మ పిడి మద్దిలేటి, ఏపీ సీడ్స్ డిఎం సుబ్బయ్య, మార్క్ఫెడ్ డిఎం పెన్నేశ్వరి, వెటర్నరీ ఏడీ రత్నకుమార్, తహసీల్దార్ పుణ్యవతి, ఎంపిడిఓ, ఎడిఎలు, ఏఓలు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణాలను కాపాడుతుంది

**విశాలాంధ్ర - నార్పల:** వెంకట్ వకుళ ఫౌండేషన్ చైర్మన్ ఆలం వెంకట నరసానాయుడు జన్మదినం సందర్భంగా నార్పల మండల కేంద్రంలో రెండు సంవత్సరాలుగా 1070 యూనిట్లు రక్తదానం చేసినందుకు కడపలో జరుగుతున్న మహానాడులో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెడికల్ క్యాంప్ బ్లడ్ డొనేషన్ క్యాంపులో వెంకట్ వకుళ ఫౌండేషన్ చైర్మన్ ఆలం వెంకట నరసా నాయుడును ఎన్టీఆర్ ట్రస్ట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజేంద్ర కుమార్ ఐపిఎస్ రిటైర్డ్ డిజిపి, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఎన్టీఆర్ ట్రస్ట్ గోపి అడుసు మల్లి ఘనంగా సన్మానించి జ్ఞాపికను బహుకరించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ రక్తదానం చాలా గొప్పది అనేక ప్రాణాలు కాపాడుతుంది. ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి నిండు ప్రాణాన్ని కాపాడాలన్నారు. వెంకట నరసానాయుడు సేవా కార్యక్రమాలు కొనసాగించాలని తెలియజేశారు.

## విత్తన వేరుశెనగ కోసం నమోదు చేసుకోండి

**విశాలాంధ్ర-శింగనమల:** మండల వ్యాప్తంగా ఖరీఫ్ 2025 సంవత్సరానికి సంబంధించి శింగనమల మండలానికి 1300 క్వింటాళ్లు కే 6 వెరైటీ, టీసీజీఎస్ 1694 వెరైటీ 100 క్వింటాళ్లు వెరసి 1400 క్వింటాల్లు వేరుశనగ విత్తనం మండలానికి కేటాయించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్ గురువారం ప్రకటనలో తెలిపారు. పెరవలి,వెస్ట్ నర్సాపురం, రాచేపల్లి, ఆకులేడు ,శోధన పల్లి ,శింగనమల, సలకం చెరువు రైతు సేవా కేంద్రాలకు 701.4 క్వింటాళ్లు కే6 వెరైటీ వచ్చిందన్నారు. జిల్లా అధికారుల ఉత్తర్వుల మేరకు త్వరలోనే రైతులందరికీ రాయితీపై వేరుశనగ విత్తన కాయలు పంపిణీ చేస్తామని, రైతులు రైతు భరోసా కేంద్రాలను సంప్రదించాలని కోరారు.

## ద్విచక్ర వాహనానికి నిప్పు

**విశాలాంధ్ర-బొమ్మనహాళ్:** మండలంలోని ఉంతకల్లు గ్రామంలో ఇంటి ముందు పార్కు చేసిన ద్విచక్ర వాహనానికి దుండగులు నిప్పు పెట్టారు. దీంతో వాహనం సీటు, పెట్రోల్ కవర్, వైర్లు కాలిబూడిదైంది. వివరాలు మేరకు గ్రామంలో నివాసముంటున్న వన్నూరువలి తన ద్విచక్ర వాహనాన్ని బుధవారం రాత్రి తన ఇంటి ముందు పార్క్ చేసి నిద్రపోయడు. గురువారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు వాహనంపై పెట్రోలు పోసి నిప్పుపెట్టడంతో ఆహుతైంది. మంటలు వచ్చేది చూసి స్థానికులు కేకలు వేశారు. మంటలు ఆర్పేశారు. దీంతో బాధితులు బొమ్మనహాళ్ పోలీసులను ఆశ్రయించారు. గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టారా లేక ఇతరులపై నెట్టేందుకు వారే నిప్పు పెట్టి డ్రామాలు ఆడుతున్నారా అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు.

## యోగాపై వ్యాస రచన పోటీలు

**విశాలాంధ్ర-యాడికి:** మండల కేంద్రంలోని స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ లో యోగాపై గురువారం వ్యాస రచన పోటీ నిర్వహించారు.ప్రతిరోజు యోగా చేయడం వలన మానసిక ప్రశాంతత పొందవచ్చునని ఎంపీడీవో కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నాగేశ్వర్ రెడ్డి తెలిపారు. యోగాంధ్ర లో భాగంగా యాడికి లోని స్టార్ పారడైజ్ హైస్కూల్ లో యోగ పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిరోజు యోగా చేయడం వల్ల మానసిక ప్రశాంతత పొందవచ్చును అని తెలిపారు. విద్యార్థులు యోగా సాధనకు ఎటువంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయవచ్చునని పేర్కొన్నారు వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సచివాలయ సెక్రెటరీ హాజీవలీ, మహిళా సంరక్షణ కార్యదర్శి కృష్ణాంజలి, స్టార్ పారడైజ్ హై స్కూల్ మేనేజ్మెంట్ నాగేంద్ర, ఉపాధ్యాయులు కుమారి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి ప్రభుత్వ ఆసుపత్రిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**విశాలాంధ్ర-గుంతకల్లు:** అనంతపురం జిల్లా గుంతకల్ ప్రభుత్వ ఆసుపత్రిలో అర్ధరాత్రి జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. కలెక్టర్ వినోద్ కుమార్ ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు మారువేషంలో జిల్లాలో పర్యటించారు. మారువేషంలో గుంతకల్ ప్రభుత్వ ఆసుపత్రిలో అర్ధరాత్రి తనిఖీలు నిర్వహించారు. సామాన్యుడులా ఆసుపత్రిలో కలయాతిరుగుతూ రోగుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ముఖానికి మాస్క్ మెడలో టవల్ వేసుకొని ఆస్పత్రిని పూర్తిగా పరిశీలించారు. ఆసుపత్రి బయట చెప్పులు విడిచి రోగులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోగులు ఆసుపత్రిలో అంబులెన్స్ చెడిపోయిందని అనంతపురం కర్నూలుకు రోగులను రెఫర్ చేస్తే ప్రైవేట్ అంబులెన్స్ లో రోగులు పోవలసి వస్తుంది దానికి అయ్యే ఖర్చు 5500 అవుతుందని వారు కలెక్టర్ కి చెప్పారు. ఆస్పత్రిలో రికార్డు పరిశీలించిన్నారు.

## మురుగు, వర్షపు నీరు తొలగించండి

**విశాలాంధ్ర-తాడిపత్రి** : మండలంలోని సజ్జలదిన్నె గ్రామంలోని ఇందిరమ్మ కాలనీలో మురుగు, వర్షపు నీరు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధారణంగా కాలనీలో సిమెంట్ రోడ్డు వేస్తే సిమెంట్ రోడ్డు పక్కనే మురుగునీరు, వర్షపు నీరు వెళ్లడానికి కాలువలు ఏర్పాటు చేస్తారు. కానీ దీని విరుద్ధంగా అప్పటి కాంట్రాక్టర్లు, అధికారులు కాలువ ఏర్పాటు చేయలేదు. దీంతో ఇందిరమ్మ కాలనీలో దాదాపు ఆరు నెలల నుండి మురుగునీరు వెళ్లడానికి మురుగు కాలువలు లేక మురుగునీరు ముందుకు సాగక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము. అలాగే వర్షం వచ్చిందంటే మురుగునీరు, వర్షపు నీరు ఏకమై కుంటలా ఏర్పడి నీరు వెళ్లడానికి కాలువలు లేక రోడ్డంతా నిండుకుండలా ఉంటుందన్నారు. దీంతో రోడ్డుపై వెళ్లడానికి వృద్ధులు, చిన్న పిల్లలు, మహిళలు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను పలుమార్లు అధికారులకు కాలనీ ప్రజలు తెలిపారు. కానీ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ పట్టించుకోవడం లేదన్నారు. కావున ఉన్నతాధికారులైన క్షేత్రస్థాయిన పరిశీలించి మురుగునీరు, వర్షపు నీరు వెళ్లడానికి కాలువలు ఏర్పాటు చేయాలని ఆ కాలనీ ప్రజలు కోరుతున్నారు.

## అహుడ ల్యాండ్ బ్యాంక్ కోసం స్థలాలు పరిశీలన

**విశాలాంధ్ర-అనంతపురం:** అహుడ ల్యాండ్ బ్యాంక్ కోసం స్థలాలను జాయింట్ కలెక్టర్ మరియు అహుడ వైస్ చైర్పర్సన్ శివ్ నారాయణ్ శర్మ పరిశీలించారు. గురువారం అనంతపురం నగరంలోని కొవ్వూరు నగర్ లో కోఆపరేటివ్ సొసైటి వారి స్థలం, కోర్టు రోడ్‌లో ఉన్న గవర్నమెంట్ ఐటిఐ స్థలం, గుత్తి రోడ్డులో తడకలేరు బ్రిడ్జిని ఆనుకొని ఉన్న 7ఎకరాల స్థలాన్ని జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. క్షేత్రస్థాయిలో స్థలాలను పరిశీలించి అందుకు అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఇందులో భాగంగా అహుడ ప్రతిపాదించిన అధునాతన స్విమ్మింగ్ పూల్ కోసం రాజీవ్ చిల్డ్రన్ పార్కును అనుకుని ఉన్న స్థలమును మరియు కోర్టు రోడ్డు మొదటిలోని ఎన్హెచ్-42 బ్రిడ్జ్ కింద ఖాళీ స్థలంలో అహుడ ప్రతిపాదించిన అధునాతన మహిళా టాయిలెట్ కాంప్లెక్స్ స్థలాన్ని జాయింట్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కాచిగూడ టు మధురై రైలును పునరుద్ధరించండి

**విశాలాంధ్ర-తాడిపత్రి:** కాచిగూడ టు మధురై రైలును పునరుద్ధరించాలని హిందూ చైతన్య వేదిక సభ్యులు రైల్వే శాఖను కోరారు. గురువారం పట్టణంలోని రైల్వే స్టేషన్ లో హిందూ చైతన్య వేదిక సభ్యులు, భక్తులు, ప్రయాణికులు కలిసి రైల్వే స్టేషన్ మాస్టర్ కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా హిందూ చైతన్య వేదిక సభ్యులు మాట్లాడుతూ గతంలో కాచిగూడ టు మధురై రైలు తాడిపత్రి మీదుగా అరుణాచలం ప్రయాణించేది. అలాంటిది గత కొంతకాలంగా కాచిగూడ టు మధురై రైలు రైల్వే శాఖ రద్దుచేసి నిలిపివేశారు. దీంతో అరుణాచలం వెళ్లే యాత్రికులు, హైందవ భక్తులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందువలన తిరిగి కాచిగూడ టు మధురై రైలును మరలా పునరుద్ధరించి హైందవ భక్తుల కష్టాలను తీర్చాలని రైల్వే శాఖల కోరారు. అంతేకాకుండా కాచిగూడ టు మధురై రైలు తాడిపత్రి రైల్వే స్టేషన్లో ఆపాలన్నారు. అలాగే మరికొన్ని రైళ్లు తాడిపత్రిలో ఆగకుండా వెళుతున్న రైళ్లను తాడిపత్రి రైల్వే స్టేషన్‌లో నిలుపుదల చేయాలని రైల్వే శాఖను కోరారు. ఈ కార్యక్రమంలో హిందూ చైతన్య వేదిక సభ్యులు సి.బి.మధు, శేషపాణి, విహెచ్పి రాజశేఖర్ రెడ్డి, గంగాధర పాల్గొన్నారు.

## ఇంటి స్థలాల కోసం ధర్నా విజయవంతం చేయండి

**విశాలాంధ్ర-ఆత్మకూరు:** జూన్ 2వ తేదీన తహశీల్దార్ కార్యాలయం ముందు సిపిఐ ఇంటి స్థలాల కోసం చేపడుతున్న ధర్నా జయప్రదం చేయాలని మండల కార్యదర్శి నీళ్లపాల రామకృష్ణ పిలుపునిచ్చారు. పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, ఒక్కో ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల చొప్పున నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ధర్నా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా బడుగు బలహీన వర్గాలు నిరుపేదలు వ్యవసాయ కూలీలు అందరూ జూన్ 2న ధర్నాకు తరలిరావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా హంద్రీనీవా కాల్వకు సంబంధించి కాలువ వెడల్పు చేయాలని రాప్తాడు నియోజకవర్గం లో 50 వేల ఎకరాలకు ఆయకట్టు నీరు ఇవ్వాలని దాని ద్వారా పిల్ల కాలువలు తీయించాలని, హంద్రీనీవా ద్వారా ఆయకట్టుకు నీరు ఇచ్చేంతవరకు సిపిఐ పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సిపిఐ పార్టీ మహాసభలు గ్రామస్థాయి నుండి జాతీయ స్థాయి వరకు నిర్వహించుకుంటున్నామని,అందులో భాగంగా ఆత్మకూరు మండల కేంద్రంలో గ్రామ శాఖలో మహాసభ నిర్వహించి ఈ మహాసభలో భవిష్యత్ కార్యాచరణ పై చర్చించామన్నారు.

## మానవ శరీరానికి యోగా ఎంతో అవసరం

**విశాలాంధ్ర-బొమ్మనహాళ్** : మానవ శరీరానికి యోగా చాలా అవసరం అని బొమ్మనహాళ్ తహసీల్దార్ మునివేలు, ఎంపీడీఓ విజయభాస్కర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయ ఆవరణంలో యోగా శిక్షణ తరగతులు మూడవరోజు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు యోగా అనేది శారీరక, మానసిక ఆధ్యాత్మిక ఆరోగ్యంపై సానుకూల ప్రభావం చూపుతుందని అన్నారు. యోగా సాధన చేయడం వల్ల శరీర బలం, వశ్యత, సమతుల్యత పెరుగుతాయి. ఇది ఒత్తిడిని తగ్గించి, మనస్సును ప్రశాంతంగా ఉంచుతుందని తెలిపారు. యోగా చేయడం వల్ల రోగ నిరోధక శక్తిని పెంచుతుందని అనేక వ్యాధుల నుండి రక్షిస్తుందని అన్నారు. యోగా శిక్షణలో పాల్గొన్నా వారికి ఆలయ కమిటి సభ్యులు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ రవితేజ, ఆర్ఎ బాలక్రిష్ణ, విఆర్ఓలు సూజాత,శృతి,హెల్త్ సూపర్వైజర్ యుగంధర్ తదితరలు పాల్గొన్నారు.

## మహిళకు రక్తదానం ..

**విశాలాంధ్ర - కణేకల్లు** : కనేకల్ మండల పరిధిలోని ఎర్రగుంట గ్రామంలోని రాధమ్మ అనే మహిళకు రక్తం నాలుగు పాయింట్లు ఉండడంతో తీవ్ర అనారోగ్యానికి గురై అనంతపురం గీత ప్రైవేట్ హాస్పిటల్‌కు తీసుకుని వెళ్లారు. అనంతరం అక్కడ వైద్యులు ఆమెకు పరీక్షలు నిర్వహించి రాధమ్మకు రక్తం అవసరమని తెలియజేసిన వెంటనే వారి బంధువులు ఏఐవైఎఫ్ నాయకులను ఆశ్రయించడంతో గత నాలుగు రోజుల నుంచి అనంతపురం జిల్లా రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్లో రక్తం ఇవ్వడం జరిగింది. అని రాధమ్మకు రక్తదానం చేసిన ఏఐవైఎఫ్ నాయకులు మాధవ్ దినాకర్ మాట్లాడుతూ రక్తదానం చేయడం అంటే ఒక ప్రాణాన్ని మరలా ఇవ్వడమే అని అన్నారు. చాలా సందర్భాల్లో ఏఐవైఎఫ్ నాయకులు రక్తం అవసరమైన పలు హాస్పి టల్స్‌కు ఇతర జిల్లాలకు వెళ్లి రక్తం ఇచ్చామని తెలిపారు. యువత మంచి ఆలోచనలతో ముందుకు వెళ్లాలని ఏఐవైఎఫ్ నాయకులు కోరారు.

## సీపీఐ మండల కార్యదర్శిగా గంగాధర్

**విశాలాంధ్ర - నార్పల:** మండల కేంద్రంలోని వాల్మీకి కళ్యాణ మండపంలో బుధవారం సీపీఐ ఆరో మండల మహాసభలో మరోసారి మండల కార్యదర్శిగా సాకే.గంగాధర్, సహాయ కార్యదర్శులుగా, చాపల రామంజి, సుధాకర్‌తో పాటు 17 మంది మండల కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ నన్ను మరోసారి మండల కార్యదర్శి ఎంపిక చేసిన జిల్లా కార్యదర్శి జాఫర్, పాలెం నారాయణ స్వామి, టి.నారా యణస్వామి, కృతజ్ఞతలు తెలుపుతూ సీపీఐ బలోపేతానికి శక్తివంతులు లేకుండా ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాటం చేస్తామన్నారు. నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు కోరుతున్నాను. సభ్యులు నాగరాజు,పెద్ద పెద్దయ్య నారాయణప్ప, లలితమ్మ, పెద్దక్క సూరి, చంద్ర, అల్తాఫ్,ఎంగప్ప, సుందరమ్మ ,కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోన్నారు.

## ఇంగ్లీషు ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి

**విశాలాంధ్ర - అనంతపురం రూరల్:** ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ ఉపాధ్యాయులకు అన్యాయం జరిగిందని పదోన్నతులు కల్పించి న్యాయం చేయాలని గురువారం నగరపాలక బాలికోన్నత పాఠశాల వద్ద జరిగిన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ అనంతపురం జిల్లా స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ పదోన్నతులు ముందు ఉన్న ఖాళీలు 230 ఇవ్వాలని కేవలం 19 మాత్రమే ఉన్నాయి అనడం అన్యాయమన్నారు. దీన్ని నిరసిస్తూ ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. పెద్ద ఎత్తున నినాదనలు ప్రతిఘటించారు. విషయం తెలుసుకున్న జిల్లా విద్యాశాఖ అధికారి ధర్నా శిబిరం దగ్గరికి వచ్చి స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ పదోన్నతుల ఖాళీల విషయము డైరెక్టర్ లెటర్ పంపామని తెలిపారు. మాకుపై అధికారుల నుంచి ఏదైనా వివరణ రాగానే న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో సూర్యుడు,రమణారెడ్డి రామాంజనేయులు, సిరాజుద్దీన్, రాయల్ వెంకటేష్, లింగమయ్య, శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాస్ నాయక్, కరణం హరి కృష్ణ విష్ణువర్ధన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, జయరాం నాయక్, వెంకటరత్నం, శంకరమూర్తి, జైపాల్ నాయుడు, చంద్రశేఖర్,సుధాకర్ హరి ప్రసాద్ రెడ్డి, బండారు శంకర్, నరసింహారెడ్డి,రవి నాయక్, వాణిశ్రీ త్రివేణి విజయశ్రీ, లక్ష్మీదేవి, కౌసర్ భాను,సురేష్, కేశవరెడ్డి, నాగభూషణ, శ్రీధర్ గౌడ్, ఈరప్ప, నరసింహులు, శేషగిరి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

# పీఎం జెఎవైను పటిష్టంగా అమలు చేయాలి

విశాలాంధ్ర బ్యూరో-శ్రీ సత్యసాయి: పిఎంజెఎవై స్కీమ్ (ఆయుష్మాన్ భారత్ యోజన) జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలి అని ప్రజల నుండి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా అమలు యూనిట్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ వైద్య సేవ కోఆర్డినేటర్ శ్రీదేవి, జిల్లా వైద్య శాఖ అధికారి ఫిరోజ్ బేగం, హిందూపురం ఆసుపత్రి డి సి హెచ్ ఓ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యశాఖ అధికారి ఆధ్వర్యంలో వారం వారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వైద్యులకు, మెడికల్ సిబ్బందికి జిల్లా వైద్య సేవపై పలు అంశాలపై సమీక్షించాలి కోవాలని అటువంటి నివేదికలు నాకు అందజేయాలని ఆదేశించారు. ఈ పథకం వలన కార్మికులకు సామాజిక భద్రత కల్పించడం, వారి ఆరోగ్య ప్రయోజనాలు మరియు వైద్య సంరక్షణను నిర్ధారించడం ప్రభుత్వం ప్రాధాన్యతగా భావిస్తోంది. ఇది మరింత ఉత్పాదక శ్రామిక శక్తికి, 'విక్షిత్ భారత్' దిశగా పనిచేయడానికి దారితీస్తుంది. హిందూపూర్ పట్టణంలో బాలాజీ ఆసుపత్రి, స్పందన ఆస్పత్రి, రాఘవేంద్ర, తేజ ఆసుపత్రుల పీఎంజేవై సేవలపై, సమీక్షించారు, కదిరి ప్రభుత్వ ఆసుపత్రి నందు వైద్య సేవలపై ఆరా తీశారు. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి అక్రమాలపై విచారణ జరిపించండి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలో 60 కోట్లు విలువైన సర్వేనెంబర్ 650-2లో జరిగిన భారీ అవినీతి అక్రమాలపై విచారణ జరపాలని సీపీఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, చేనేత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గుర్రం వెంకటస్వామి, ప్లంబర్ అండ్ ఎలక్ట్రీషియన్ కార్మిక సంఘం అధ్యక్షులు గోవిందరాజులు, కార్యదర్శి అన్నం లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా గత కొన్ని రోజులుగా తాహశీల్దార్ కార్యాలయ ముందు ఆవరణంలో రిలే దీక్షలను చేపట్టడం జరిగింది. అనంతరం ఉప తహసీల్దార్ సురేష్ కుమార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం సీపీఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్ మాట్లాడుతూ ధర్మవరం పట్టణంలో బెంగళూరు వెళ్లే రోడ్డు నందు గల 650-2 సర్వే సంబర్‌లో 60 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని పేదల పేర్లు చెప్పుకొని ప్లంబర్స్ యూనియన్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు కుమ్మక్కై ఆ ప్రభుత్వ భూమిని అర్హులైన ప్లంబర్ల కు అందకుండా తమ బినామీ పేర్లతో ఆ భూమిని అంతా నొక్కేశారు అని ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి అప్పటి తాసిల్దార్ రమేష్ అవినీతి అక్రమార్కులకు పూర్తిగా సహకరించారు అని తెలిపారు. 1996లో ప్లంబర్స్ అంతా ఒక యూనియన్‌గా ఏర్పాటు చేసుకొని పట్టాల కోసం ప్రభుత్వాన్ని విన్నవించుకోగా వారికి మంజూరు చేసింది అని తెలిపారు. అయితే సదరు భూమి మాది అంటూ పట్టణానికి చెందిన కొందరు వ్యక్తులు కోర్టును ఆశ్రయించడంతో అప్పటినుంచి అది పెండింగ్లో పడుతూ వచ్చింది అని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో భూమి యజమానులు ప్లంబర్స్ యూనియన్ రాజీమార్గంలో పరిష్కరించుకోవాలని కోర్టు తీర్పునిచ్చింది అని తెలిపారు. దీన్ని ఆసరాగా చేసుకున్న ప్లంబర్స్ యూనియన్ ముసుగులో అప్పటి అధికార పార్టీని అడ్డుపెట్టుకొని భూమి యజమానులను బెదిరించి మరోవైపు అసలైన ప్లంబర్స్ ని కూడా తొక్కి పెట్టేసి యూనియన్ పేరు చెప్పుకొని ముగ్గురు వ్యక్తులు దాదాపు 30 నుంచి 35 పట్టాలు తమ బినామీ పేర్లతో దోచి వేయడం జరిగిందని వారు మండిపడ్డారు. పట్టాలు ఇచ్చినందుకు అప్పటి తాహసీల్దారు రమేష్ బాబు, మున్సిపల్ కమిషనర్ కూడా 21, 24, 66 నెంబర్ గల పట్టాలు బినామీ పేర్లతో కేటాయించి, వాటి అమ్మకం ద్వారా వచ్చిన డబ్బును సదరు తాసిల్దార్, అప్పటి కమిషనర్ కు నజరానాగా ఇచ్చినట్లు మాకు సమాచారం అందిందని తెలిపారు. 60 కోట్ల విలువైన 2ఎకరాల భూమి కేవలం యూనియన్ లోనీ ముగ్గురు వ్యక్తుల చేతుల్లోకి ఎంతవరకు సమంజసమని తెలిపారు. ఆ ముగ్గురిలో డి.రాజు, డి. సురేంద్రలు అన్నదమ్ములు అని తెలిపారు. మరో వ్యక్తి ఎన్.లతీఫ్‌లు ఉన్నారు అని తెలిపారు. రూ.60 కోట్ల విలువ చేసే 2 ఎకరాల భూమిని యూనియన్ ముసుగులో తల్లి, తండ్రి, సోదరి, తోడల్లుడు, కూతురు, మర దలు, మేనల్లుడు, సోదరుడు, అత్త, స్నేహి తుల పేర్లు పెట్టి నిండా దోచేసారాన్నారు. వీరిపై చట్టబద్ధంగా విచారించి అసలైన అర్హులకు విలువైన పట్టాలు అందేలా చర్యలు తీసుకొనీ సదరు వ్యక్తులపై 420 కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. నంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్స్ కార్మిక సంఘం నాయకులు ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆంజనేయులు, తాజుద్దీన్, రామ కృష్ణ, వేణుగోపాల్, రామసుబ్బయ్య, సురేంద్ర, నాగేంద్ర, చిన్న, జనార్దన్, మరియు మహిళా సమైక్య నాయకులు లలితమ్మ, లింగమ్మ, ఈరమ్మలు పాల్గొన్నారు.

## ప్రైవేట్ సర్వేర్ పెత్తనం

# రెవిన్యూ యంత్రాంగం దాసోహం

### అనధికార విధులు
### లక్షలాది రూపాయలు వసూళ్లు
### ఇష్టానుసారంగా సర్వేలు
### చోద్యం చూస్తున్న రెవిన్యూ అధికారులు

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలో ఓ ప్రైవేట్ సర్వేయర్ వ్యవహరిస్తున్న తీరు సర్వత్రా విమర్శలకు దారితీస్తోంది. మండల కేంద్రమైన గుడిబండ రెవిన్యూ కార్యాలయంలో 2016 వ సంవత్సరంలో కాంట్రాక్ట్ పద్ధతిలో ఒక ప్రైవేటు వ్యక్తిని సర్వేయర్‌గా ప్రభుత్వం నియమించింది. సదరు ప్రైవేట్ సర్వేయర్ అనతి కాలంలోనే తనకున్న పలుకుబడి అతి తెలివితేటలతో మండల రెవెన్యూ కార్యాలయం మొత్తాన్ని తన గుప్పిట్లో పెట్టుకుని మండల స్థాయి అధికారులను శాసించే స్థాయికి ఎదిగాడు. దీనిని ఆసరాగా చేసుకొన్న సదరు ప్రైవేట్ సర్వేయర్...తినేవాడికి ఏదైతేనేమి... అన్న చందంగా మండలంలోని అనేక గ్రామపంచాయతీలో అనధికారికంగా సర్వేలు చేస్తూ ఎవరు ఎక్కువ మొత్తంలో డబ్బులు ఇస్తే వారికి అనుకూలంగా సర్వే రిపోర్టులు, స్కెచ్ లు తయారుచేసి తనకు అనుకూలంగా ఉన్నవారి పేరిట సబ్ డివిజన్లు సైతం చేయడంతో అర్హులైన ఎంతోమంది రైతులు ప్రతిరోజు మండలంలో రెవెన్యూ కార్యాలయం చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు. ఈ ప్రైవేట్ సర్వేయర్ గడువు 2019తో ముగిసిందని గతంలో తహశీల్దారు అనధికార సర్వేయర్‌కు ఎలాంటి సర్వేలు చేయకూడదని, కార్యాలయానికి రాకూడదని నోటీసులు జారీ చేశారు. అయినప్పటికీ ఇతను ఎవరిని లెక్క చేయకుండా కార్యాలయంలో తిష్ట వేసి కొంతమంది అధికారులను వీఆర్వోలను తన చెప్పు చేతుల్లో ఉంచుకొని అమాయక ప్రజల అవసరాన్ని అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని అనధికారికంగా సర్వేలు చేస్తూ రైతుల నుండి లక్షలాది రూపాయలు అక్రమంగా వసూలు చేస్తున్నాడని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. తలా పాపం తిలా పిడికెడు అన్న చందంగా ఇతను చేసే అవినీతి అక్రమాల్లో కొంతమంది రెవెన్యూ అధికారులు సిబ్బంది సైతం తమకు వచ్చిన మామూలు తీసుకొని పరోక్షంగా ఇతనికి సహకరిస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ ప్రైవేట్ సర్వేయర్ 2019వ సంవత్సరంలోనే తన కాంట్రాక్ట్ గడువు ముగిసినప్పటికీ ఎటువంటి జంకు బొంకు భయము లేకుండా యదేచ్ఛగా సర్వేలు చేస్తూ స్కెచ్ లు వేస్తూ అక్రమంగా లక్షల రూపాయలు వసూలు చేస్తూ అమాయక రైతులను జలగల్లా పీల్చి పిప్పి చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. మండలంలోని ప్రధానంగా గుణే మోరబాగల్, మోరబాగల్, గుడిబండ జమ్మలబండ, రాళ్లపల్లి, ముత్తుకూరు, మందలపల్లి తదితర గ్రామ పంచాయతీలో అధికంగా సర్వేలు చేసి లక్షలాది రూపాయలు వసూలు చేసి సబ్ డివిజన్లు సైతం చేసినట్లుగా ఆయా పంచాయతీ రైతులు తెలిపారు. ఇదిలా ఉండగా మండలంలోని గుణేమోరబాగల్, పంచాయతీలోని ఒక గ్రామంలో వివాదాస్పద భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించడానికి డిఐఎస్ ఓ సరేంద్రబాబు వచ్చిన సందర్భంలో కూడా మండల సర్వేయర్ తో పాటు సదరు ప్రైవేట్ సర్వేయర్ కూడా పాల్గొని రికార్డులను చేతిలో పట్టుకుని హల్ చల్ చేయడం అత్యంత గమనార్హం. మండల సర్వేయర్ కూడా సదరు ప్రైవేట్ సర్వేయర్‌కు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని బలమైన ఆరోపణలు ఉన్నాయి. మండలంలోని అన్ని గ్రామపంచాయతీ పరిధిలో గ్రామాల్లో ప్రైవేట్ సర్వేలు సబ్ డివిజన్లను చేస్తుండడం పట్ల ఆయా గ్రామ సచివాలయంలో పనిచేసే రెగ్యులర్ సర్వేయర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తుండడంతో పాటు ఇటీవల మండల తహసిల్దారుకు కూడా ఫిర్యాదు చేసినట్లు సమాచారం. మండలంలో సదరు ప్రైవేట్ సర్వేయర్ అనధికారికంగా సర్వేలు చేస్తూ రికార్డులు తయారు చేస్తూ పెనుగొండలోని ఆర్డీవో కార్యాలయంలో కూడా తనకు అనుకూలంగా ఉన్నవారి పేరిట రికార్డులను సబ్ డివిజన్లను చేస్తున్నట్లు రైతులు వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పచ్చని కుటుంబాల్లో అన్నదమ్ముల మధ్య చిచ్చులు పెడుతూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ప్రైవేట్ సర్వేయర్‌పై కఠినమైన చర్యలు తీసుకొని మండలంలోని రైతులను కాపాడాలని పలువురు రైతులు కోరుతున్నారు.

## విద్యతోనే భవిష్యత్తు..

విశాలాంధ్ర-ధర్మవరం: క్రమశిక్షణతో కూడిన విద్య భవిష్యత్తులో మంచి గుర్తింపును తెస్తుంది అని యశోదమ్మ వకీలు పెద్దయ్య కురుబ కళ్యాణ మండపం డెవలప్మెంట్ సొసైటీ కమిటీ అధ్యక్షులు మాలగుండ్ల మల్లికార్జున, ప్రధాన కార్యదర్శి కప్పల బలరాముడు, కోశాధికారి బండి ఉజ్జినప్ప తెలిపారు. గురు వారం పట్టణంలోని ఎర్రగుంటలో గల యశోదమ్మ వకీలు పెద్దయ్య కురుబ కళ్యాణ మండపంలో పదో తరగతి, ఇంటర్ ఆపై ప్రతిభ చూపిన విద్యార్థినీ విద్యార్థులకు పురస్కార నగదు, అవార్డుల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకు న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కురుబ లస్తులకు చదువులో మంచి ప్రతిభను కనపరచడం పట్ల వారు తొలుత విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. పదో తరగతి లో మొత్తం 38 మందికి, ఇంటర్మీడియట్‌లో 18 మందికి, జె ఈఈ మెయిన్స్‌లో గిరక కావ్యకు పురస్కార అవార్డులు ,పదవ తరగతి, ఇంటర్మీడియట్‌లో అధికమార్కుల సాధించిన విద్యార్థులకు ప్రథమ నగదు బహుమతి రూ.3వేలు, ద్వితీయ రూ.2500, తృతీయ రూ.2వేలు నగదు పురస్కారంతోపాటు మెమెంటోలు కూడా పంపిణీ చేశారు. ఈ నగదు పురస్కారానికి దరఖాస్తులు చేసుకున్న మిగిలిన వారందరికీ కూడా రూ.1000 రూపాయలు నగదు పురస్కారాన్ని అందజేశారు. తదుపరి పదో న్నతి పొందిన నాన్ టీచింగ్ ఉద్యోగ ఉపాధ్యక్షులు దాసరి నాగముని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి శాఖ డైరెక్టర్ కమతం కాటమయ్య, గౌరవ ఉపాధ్యక్షులు మాలకొండ రవీంద్ర, ఉపాధ్యక్షులు కోటి వెంకటేశులు, కోశాధికారి పాముల విజయభాస్కర్, గిరక నారాయణస్వామి, గవ్వల బాబు, గవ్వల నారాయణస్వామి తోపాటు డైరెక్టర్లు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు లయన్స్ క్లబ్ ద్వారా సేవలు

విశాలాంధ్ర-ధర్మవరం: పేద ప్రజలకు మరింత సేవలు లైన్స్ క్లబ్ ద్వారా త్వరితగతిన అందించాలని, తద్వారా లైన్స్ క్లబ్ మంచి గుర్తింపు పొందే అవకాశం ఉందని లైన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ గౌతం పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎర్రగుంట లో గల లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రి కార్యాలయాన్ని వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం లైన్స్ క్లబ్ వారు నిర్వహిస్తున్న పలు సేవలను వారు కొనియాడారు. ఇంతవరకు లైన్స్ క్లబ్ ద్వారా చేపట్టిన వివిధ సేవా కార్యక్రమాలను, వారు అడిగి సంవత్సరంలో 360 మందికి కంటి ఆపరేషన్లు చేయించుట, ఉచితంగా అద్దాలను ఇవ్వటలో జిల్లాలోనే మంచి ప్రతిభను ఘనపరచడం పట్ల వారు క్లబ్ కమిటీని అభినందించారు. కంటి వైద్య శిబిరాలతో పాటు వివిధ సేవా కార్యక్రమాలను కూడా నిర్వహిస్తే, మరింత గుర్తింపు వచ్చే అవకాశం ఉందని వారు తెలిపారు. ఇంటర్నేషనల్ ద్వారా ధర్మవరం లైన్స్ క్లబ్ కు కావలసిన సదుపాయాలు సహకారాలు తప్పకుండా త్వరలో అందిస్తానని వారు హామీ ఇచ్చారు. అనంతరం గవర్నర్ గౌతమ్, క్యాబినెట్ కార్యదర్శి జనార్ధన్ లను లైన్స్ క్లబ్ వారు ఘనంగా సత్కరించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేణుగోపాలాచార్యులు, లైన్స్ క్లబ్ వ్యవస్థాపకులు పిట్ట వెంకటస్వామి, రత్న శేఖర్ రెడ్డి, కార్యదర్శి నాగేంద్ర, పళ్లెం వేణుగోపాల్, ఉట్టి శివప్రసాద్, గోశే రాధాకృష్ణ,మేటికల కుల్లాయప్ప, నాగరాజు,రాజు (నేత), తదితర సీనియర్ జూనియర్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీనివాస డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని శ్రీనివాస డిగ్రీ, పీజీ కళాశాలలో ఈ నెల 31వ తేదీన ఉదయం 9గంటలకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ముసలి రెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ అమెజాన్ వేర్హౌస్ మేనేజ్మెంట్, ఆల్ డిజి కంపెనీలు జాబ్ మేళాకు సహకరిస్తున్నాయని తెలిపారు. 2023, 2024, 2025 సంవత్సరంలో ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన అన్ని డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు అవకాశం కలదని తెలిపారు. బయోడేటాతో కళాశాలలో సంప్రదించారని తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ విద్యార్థులు జాబ్ మేళాలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## వైసీపీ నాయకుడిని పరామర్శించిన ఈరలక్కప్ప

విశాలాంధ్ర-మడకశిర: మండల పరిధిలోని కొత్తలం గ్రామానికి చెందిన మాజీ డీలర్ నాగరాజు సోదరుడు నిత్యానందంకు ఇటీవలే పావగడ సమీపంలో బైక్ యాక్సిడెంట్ అయి గాయల పాలయ్యారు. విషయం తెలుసుకున్న ఈరలక్కప్ప తుమకూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నిత్యానందంను గురువారం పరామర్శించి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకుని మెరుగైన చికిత్స అందించాల్సిందిగా డాక్టర్లకు సూచించారు. చికిత్స పొందుతున్న నిత్యానందంకు అధైర్య పడవద్దని అండగా ఉంటానని ధైర్యం నింపారు. వీరి వెంట వైసీపీ నాయకులు నారాయణస్వామి, శేషాద్రి, నాగరాజు,ధనుంజయ తదితరులు ఉన్నారు.

## బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకోవాలి

విశాలాంధ్ర-ధర్మవరం: బక్రీద్ పండుగను పట్టణంలోని ముస్లింలందరూ కూడా ఘనంగా జరుపుకోవాలని ముస్లిం మత పెద్దలు, ఇమామ్ సహాబ్లు, మౌలానాలు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని జామియా మసీదులో ముస్లిం మత పెద్దలు సమావేశమయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలోని ముస్లిం మత పెద్దలతో తో చర్చించి అందరి సమక్షంలో ఈ సంవత్సరం బక్రీద్ పండుగ నమాజ్ మునుపటి లాగే ఈ సంవత్సరం కూడా బెంగళూరు రోడ్ లోని కాలనీ ఈద్గా మైదానంలో మాత్రమే జూన్ 7వ తేదీ శనివారం ఉదయం 7బీ30 నమాజ్ కొరకు జమాత్ నిలబడునని తీర్మానించడం జరిగిందని తెలిపారు. ధర్మవరంలోని ముస్లిం సోదరులు పెద్దలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సమయానికి ముందే ఈద్గా మైదానంలో చేరుకోవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు వివిధ మసీదు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన పిల్లలను

# గుర్తించిన పోలీసులు

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణంలోని కమాన్ స్ట్రీట్‌కు చెందిన షేక్ రియాజ్, నూర్జహాన్‌లా పిల్లలు బుధవారం ఇంటి నుంచి తప్పిపోగా వారు పెనుకొండ పోలీస్ స్టేషన్ నందు తమ పిల్లలు పెద్ద కూతురు తహిన, రెండవ కూతురు పిర్దోస్, కనిపించడం లేదని పెనుకొండ ఎస్సై వెంకటేశ్వర్లకు ఫిర్యాదు చేయగా, తన సిబ్బందితో గురువారం వారి కోసం పోలీసులు టీములుగా ఏర్పడి వెతకక అనంతపురంలో ఉన్నట్లు గుర్తించి వారికి నచ్చజెప్పి వారిని పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి పోలీస్ స్టేషన్లో వారి తల్లిదండ్రులకు ఇద్దరు అమ్మాయిలను అప్ప చెప్పామని ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. అదృష్టమైన ఆడపిల్లల కేసును పెనుకొండ పోలీసులు త్వరతగతిన కేసును చేదించినందున పెనుకొండ ప్రజలు పోలీసులకు అభినందనలు తెలిపారు.

## కారు అద్దాలు ధ్వంసం.. నగదు, బంగారం చోరీ

విశాలాంధ్ర-గోరంట్ల: కారు అద్దాలు ధ్వంసం చేసి నగదు, బంగారం చోరీ జరిగిన సంఘ టన గోరంట్ల మండలంలో చోటు చేసుకుంది, బాధితుడు షర్ఫుద్దీన్ తెలిపిన వివరాల మేరకు.. .గుమ్మయ్య గారిపల్లి వద్ద గుజురి దుకాణం నిర్వహిస్తున్నాడు, అయితే తనకు ఆరోగ్యం సరిగా లేకపోవడంతో తన కారును దుకాణం వద్ద ఆపి హాస్పిటల్ కు బుధవారం సాయంత్రం 7గంటల సమయంలో వెళ్ళాడు, మళ్లీ ఇంటికి వెళ్లి తిరిగి కారును తీసుకువెళ్ళడానికి 10గంటల సమయంలో రాగా కారుకు వేసిన అద్దాలను ఇనుప సుత్తితో పగులకొట్టి కారులో ఉంచిన లక్ష రూపాయల నగదు,ఒక తులం బంగారు చైన్, రూ.15వేల విలువ గల రాగి వస్తువులు,తో పాటు సీసీ కెమెరాలకు ఏర్పాటు చేసిన విసిడిని ఎత్తుకెళ్లినట్లు తెలిపాడు. జరిగిన సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు. దుకాణంలో పని చేస్తున్న యూపీకి చెందిన వ్యక్తి రాత్రి నుండి ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి, కనపడటం లేదని వాపోయాడు

## రేపు కౌన్సిల్ సమావేశం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో ఈనెల 31వ తేదీ శనివారం ఉదయం 11గంటలకు కౌన్సిల్ సమా వేశం నిర్వహిస్తున్నట్లు ఇంచార్జ్ కమిషనర్ జి.రాజేశ్వరి బాయి గురువారం ప్రకటనలో తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ అజెండాలోని అంశాలను చర్చించి, కౌన్సిలర్ల ద్వారా ఆమోదం పొంద డం జరుగుతుందన్నారు. అదేవిధంగా పట్టణంలోని వారు సమస్యలపై కూడా సమావేశంలో చర్చించడం జరుగుతుందని తెలిపారు. కౌన్సిల ర్లు,వైస్ చైర్మన్లు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని తెలిపారు.

## సోలార్‌కి భూసేకరణ త్వరగా చేపట్టాలి

విశాలాంధ్ర-నంబులపూలకుంట: మండల పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న సోలార్ నిర్మాణానికి ప్రభుత్వ భూములను త్వరగా గుర్తించాలని జిల్లా డిప్యూటీ కలెక్టర్ విశ్వనాథ్ తెలిపారు. గురువారం ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో రెవెన్యూ సిబ్బంది,సర్వేయర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో రెవెన్యూ సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ భూములను గుర్తించాలని, ఆ వివరాలను నివేదిక రూపంలో అందించాలని ఆదేశించారు. సోలార్ నిర్మాణానికి సమీపంలోని ప్రైవేటు భూములు ఎకరాకు 31 వేల రూపాయలు లీజు పద్ధతిలో భూసేకరణకు ప్రభుత్వం ప్రతిపాదించిందని,ఆ భూములు రైతుల పేరిటే ఉంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ దేవేంద్ర నాయక్,ఆర్ ఐ శ్రీధర్,విఆర్వోలు రఘు,నాగరాణి,దీపిక,గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు. అనంతరం ప్రపంచ ప్రసిద్ధి గాంచిన తిమ్మమ్మ మర్రిమాను ను సందర్శించి,అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మాజీ సీఎంను కలిసిన ఉపసర్పంచ్

విశాలాంధ్ర-గోరంట్ల: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో కలిసినట్లు గోరంట్ల మండలంలోని పూలేరు గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ జీనవాండ్ల పల్లి శ్రీనివా సులు కలిసినట్లు తెలిపారు. శ్రీ సత్య సాయి జిల్లా వైసీపీ అధ్యక్షురాలు, పెనుకొండ నియోజక వర్గ సమన్వయ కర్త ఉషశ్రీ చరణ్‌తో పాటు కలిసినట్లు తెలిపారు.

## హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన

విశాలాంధ్ర-రొళ్ల: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు శ్రీ సత్య సాయి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ,నియంత్రణ విభాగం ఆదేశాల మేరకు సామాజిక ఆరోగ్య కేంద్రంరొళ్ల,ఫోర్డ్ సంస్థ,ఐసిటిసి ఆధ్వర్యంలో గురువారం అనిల్ కుమార్ కళా బృందంతో వీధి నాటకము ద్వారా హెచ్.ఐ.వి, ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని స్థానిక బస్టాండ్ ఆవరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమములో హెచ్.ఐ.వి, ఎయిడ్స్ వ్యాధి ఎలా వ్యాపిస్తుంది, ఎలా వ్యాపించదు,ఎన్ని మార్గాల ద్వారా వస్తుంది.హెచ్.ఐ.వి, ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి,హెచ్.ఐ.వి వచ్చిన వారికి ఏ.ఆర్.టి సేవలు గురించి,హెచ్.ఐ.వి, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి,హెచ్.ఐ.వి, ఎయిడ్స్ క్షయ వ్యాధి సంబందం గూర్చి,సుఖ వ్యాధులు,చికిత్స గూర్చి,కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి,హెచ్.ఐ.వి, ఎయిడ్స్ యాక్ట్ 2017 టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి ఆట పాటలతో చక్కగా అవగాహన ప్రజలకు కల్పించారు. ఈ కార్యక్రమములో డాక్టర్. బాలప్రణీత్ రెడ్డి,ఫోర్డ్ ఆర్గనైజషన్ పీడీ బదరిష్,ఐ.సి.టి.సి కౌన్సిలర్ అంజినప్ప, ల్యాబ్ టెక్నీషియన్ రమణ నాయక్,ప్రాజెక్ట్ మేనేజర్ అశ్వత నారాయణ,హెడ్ కానిస్టేబుల్ రామలింగప్ప ఓ.ఆర్.డబ్ల్యూలు అనిత, గీత, రంగలక్ష్మి కళాబృందం రమేష్,రమ్యశ్రీ లలిత,బాలు,అంజి,రామాంజసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు పద్యాలపై ఆసక్తి..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ నగర్‌లో గల ప్రధాన పౌర శాఖ గ్రంథాలయంలో ఉచిత శిక్షణా కార్యక్రమంలో తెలుగు పద్యాలపై ఎంతైనా ఆసక్తి అవసరము అని గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి తెలియజేశారు. ఈ సందర్భంగా అంజలి సౌభాగ్యవతి మాట్లాడుతూ చదువుతోపాటు యోగ, ఆటల విషయంలో మంచి మెలకువలను తెలుసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకే ఈ శిక్షణా కార్యక్రమాలను నిర్వహించామని ఇందులో యోగా, తెలుగు, ఇంగ్లీష్, వ్యాకరణం, గ్రామర్, నాట్యాలు, వివిధ ఆటలు వల్ల చక్కటి ఆరోగ్యము, శరీర ధృఢత్వం కలుగుతుందని తెలిపారు. ఈ శిబిరం జూన్ 6వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రంథాలయాలలో చదువు, పోటీ పరీక్షలు, వివిధ విభాగాలకు చెందిన అంశాలకు గల పుస్తకాలు కూడా ఉచితం గా లభిస్తాయి. మా గ్రంథాలయంలో ఉచిత సభ్యత్వం నిర్వహిస్తున్నామని కేవలం ఆధార్ కార్డు జిరాక్స్ ఇచ్చినచో, రుసుము ను దాతల ద్వారా సేకరించడం జరుగుతుందని ఇటువంటి అవకాశాన్ని కూడా పాఠకులు, నిరుద్యోగులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ శిక్షణలో 17 మంది విద్యార్థులు పాల్గొన్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది రమణ నాయక్, సత్యనారాయణ, శివమ్మ, గంగాధర్, పాఠకులు పాల్గొన్నారు.

## మహానాడులో సవితమ్మ జలధార ఏర్పాటు

విశాలాంధ్ర - పెనుకొండ: రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ కడప జిల్లా ఇన్చార్జ్ మంత్రిగా పనిచేస్తున్న ,కడపలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి సవితమ్మ పేరు మీదుగా సవితమ్మ జలధార కౌంటర్ ను ఏర్పాటు చేసి అందులో 4 లక్షల వాటర్ బాటిల్‌ను ఏర్పాటు చేశారు. కార్యకర్తలు ప్రత్యేకంగా పెనుకొండ నియోజకవర్గం నుంచి వెళ్లి దాదాపుగా మహానాడు కు విచ్చేసిన కార్యకర్తలకు నాయకులకు మంచినీటి సౌకర్యాన్ని మంత్రి సవితమ్మ ఏర్పాటు చేయడం ఎండాకాలంలో నీటి అవసరాలను గుర్తించి మంచి నీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయించడం కార్యకర్తలు మంత్రిని అభినందించారు ఇంత పెద్ద ఎత్తున వాటర్ బాటిల్ను ఏర్పాటు చేయడం చాలా మంచి పని చేశారని మంత్రి సేవలను కొనియాడారు.


మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 30, మే 2025

# గర్భిణీ స్త్రీలను స్కాన్ సెంటర్లకు పంపవద్దు

**విశాలాంధ్ర-అనంతపురం:** గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం 1994 ప్రకారం స్కాన్ సెంటర్ డాక్టర్స్ లేదా నిర్వాహకులు గర్భిణీ స్త్రీలు తమ స్కాన్ సెంటర్లకు వచ్చినప్పుడు ఎవరి రెఫర్తో స్కాన్ కొరకు వచ్చి ఉన్నారు ,ఆ డాక్టర్ యొక్క రిఫరల్ స్లిప్స్ స్కాన్ సెంటర్ వారు తమ దగ్గర ఉంచుకోవాలని వాటిని తనిఖీ అధికారులు వచ్చినప్పుడు చూపించాలన్నారు. ముఖ్యంగా ఆర్.ఎం.పి చికిత్స కేంద్రాలను నిర్వహించువారు గర్భిణీ స్త్రీలను స్కాన్ల కొరకు పంపినప్పుడు అలాంటి వారికి స్కాన్ నిర్వహించకూడదని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి దేవి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. పి సి పి యన్ డి టి చట్టాన్ని ధిక్కరించిన యెడల పిసిపిఎన్డిటి చట్టము 1994 ప్రకారం స్కాన్ నిర్వాహకులను శిక్షించడం జరుగుతుందని తెలిపారు, గర్భిణీ స్త్రీలు వైద్యం కోసం ప్రభుత్వ వైద్య సిబ్బందిని ప్రభుత్వ ఆసుపత్రులను సందర్శించాలని ప్రభుత్వపరంగా గర్భిణీగా నమోదు చేసుకున్నప్పటి నుండి నిరంతరంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలియపరిచారు ,ముఖ్యంగా మాతృ మరణాలు ,శిశు మరణాలను అరికట్టవలసిన బాధ్యత గర్భిణీ స్త్రీ కుటుంబ సభ్యులకు వైద్య సిబ్బందికి ఉన్నదని అందరూ సమిష్టిగా గర్భిణీ స్త్రీల యొక్క ఆరోగ్యాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ఉందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మాతృ మరణాలు శిశు మరణాలు నిర్మూలించడం కోసం అనేక రకాల వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వ పరంగావాక్సిన్లతో పాటు రెండుసార్లు స్కానింగ్ నిర్వహించడం జరుగుతుందని ఈ స్కానింగ్ ముఖ్య ఉద్దేశం గర్భిణీ స్త్రీ కడుపులో పెరుగుతున్న బిడ్డ యొక్క ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడం కోసం నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. గర్భిణీ స్త్రీలకు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాల్లోనూ ఏరియా ఆసుపత్రిలోనూ సర్వజన ఆసుపత్రిలోనూ అవసరాన్ని బట్టి వైద్య సేవలు నిష్ణాతులైన డాక్టర్లు అందిస్తారని తెలియజేశారు. గర్భిణీ స్త్రీలు తమ యొక్క ఆరోగ్యం కడుపులో పెరుగుతున్న బిడ్డ యొక్క సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రులను సందర్శించి వైద్య సేవలు ఉచితంగా పొందాలని తెలిపారు ,గర్భిణీ స్త్రీలకు ఆర్ఎంపి వైద్యులు స్కాన్ సెంటర్లకు రిఫర్ చేసినా ,తెలిసి తెలియని వైద్యం చేసిన కడుపులో పెరుగుతున్న బిడ్డ ఆడ మగ తెలుసుకోవడానికి వారికి సహకరించిన అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతుందని స్కాన్ సెంటర్ల వైద్యులు లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడినట్లయితే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అట్టివారికి మూడు సం రాలు జైలు శిక్ష 50,000 రూపాయల వరకు జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు ,అన్ని స్కానింగ్ సెంటర్ లపై వైద్య ఆరోగ్యశాఖ ఎప్పటికప్పుడు నిఘా ఉంచడం జరుగుతుందని ఒక ప్రకటనలో తెలిపారు అలాగే జిల్లాలో ఏ స్కానింగ్ సెంటర్ డాక్టర్స్ అయినా లేదా ఆర్ఎంపీలైన గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం 1994 ను అతిక్రమించిన ఎడల కఠిన చర్యలు ఉంటావని హెచ్చరించారు. ఏ స్కానింగ్ సెంటర్ నిర్వాహకులైన గర్భస్థ పిండ లింగనిర్ధారణ పరీక్షలకు పాల్పడినట్లయితే అట్టి వారిపై జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫోన్ నెంబర్ 08554 228234 కు ఫిర్యాదు చేయాలని డి యం హెచ్ ఓ కోరారు.

## లయన్స్ క్లబ్ అధికారిక సమీక్ష సమావేశం

**విశాలాంధ్ర-తాడిపత్రి:** పట్టణంలోని కడప రోడ్డులో ఉన్న రవితేజ ఫంక్షన్ హాల్లో గురువారం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సంజీవరెడ్డి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సభ్యుల అధికారిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా లయన్స్ క్లబ్ గవర్నర్ ఎం.గౌతం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ అనేది సమాజంలో పేదవారిని గుర్తించి వారికి సేవ చేయడమే తమ లక్ష్యమని చెప్పారు. అలాగే లయన్స్ క్లబ్ సభ్యత్వాన్ని పెంచుకొని లయన్స్ క్లబ్ సేవలు మరి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సంజీవరెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ గవర్నర్ ఎం.గౌతమ్ చేతుల మీదుగా అనాధ పిల్లలకు వాటర్ హీటర్, కాశిరెడ్డి నాయన ఆశ్రమానికి ఐదు ప్యాకెట్ బియ్యం, శ్రీనివాసపురంలో ఉన్న శివ కృష్ణ సాయి వృద్ధాశ్రమానికి 10వేలు విలువచేసే రెండు వంటగ్యాస్ వితరణ చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పూర్వపు గవర్నర్ రమేష్ నాథ్ రెడ్డి లయన్స్ క్లబ్ కార్యదర్శి రాజా నాయుడు, ఎన్.వి. భాస్కర్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, మైనుద్దీన్, ఎస్. మొహమ్మద్ రఫీ, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

### యోగాతో మానవుని జీవన విధానంలో మార్పు

**విశాలాంధ్ర-రాప్తాడు:** ప్రతి రోజూ యోగా చేయడం వల్ల యోగాతో మానవుని జీవన విధానంలో మార్పు వస్తుందని, ప్రజలంతా దానిని అనుసరించాలని ఎంపీడీఓ బి.విజయలక్ష్మి పిలుపునిచ్చారు. వచ్చే 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'యోగాంధ్ర' అభియాన్‌కు శ్రీకారం చుట్టిందన్నారు. ఇందులో భాగంగా గురువారం ప్రజలకు అవగాహన కల్పించేందుకు రాప్తాడులో సర్పంచ్ సాకే తిరుపాలు, ఈఓఆర్డీ ఆనందప్రసాద్, జెడ్పీహెచ్ఎస్ పీడీలు కేశవమూర్తి, రాజశేఖర్ రెడ్డి, ఇతర అధికారులు, ఎంపీడీఓ కార్యాలయం, ఉపాధి హామీ, సచివాలయ సిబ్బందితో కలిసి గ్రామంలో ర్యాలీ చేశారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో యోగాసనాలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా యోగా సంస్కృతిని అభివృద్ధి చేయడం ఈ కార్యక్రమ ఉద్దేశమన్నారు.

### ప్రజలకు సేవ చేయడంలోనే సంతృప్తి

**విశాలాంధ్ర-ధర్మవరం:** ప్రజలకు సేవ చేయడంలోనే నిజమైన సంతృప్తి, సంతోషం లభిస్తుందని శ్రీ సత్య సాయి సేవ సమితి -2 నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 200 మంది ఆసుపత్రి సిబ్బంది చేత పాలు, బ్రెడ్డు, బిస్కెట్లను పంపిణీ చేశారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ శ్రీ సత్య సాయి సేవ సమితి-2, సుబ్బదాసు భజన మందిరం పిఆర్టి సర్కిల్ ద్వారా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి సేవాదాతగా పెనుకొండ వీఆర్వో బాలయ్య సహకరించడం జరిగిందని తెలిపారు. తదుపరివారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలని, అప్పుడే చక్కటి మనశ్శాంతి సుఖవంతమైన జీవితం లభిస్తుందని తెలిపారు. పుట్టపర్తి సాయిబాబా దివ్య ఆశీస్సులతో ఈ కార్యక్రమాన్ని గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహించడం మాకెంతో గర్వంగా ఉందని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ మాధవి మాట్లాడుతూ శ్రీ సత్య సాయి సేవ సమితి-2 వారు చేస్తున్న సేవలు ఎందరికో స్ఫూర్తిదాయకం అవుతాయని తెలిపారు. తదుపరి ఆసుపత్రి సిబ్బంది తరపున వారికి కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

### మహానాడులో కాలువ శ్రీనివాసులు, తెలుగు తమ్ముళ్లు

**విశాలాంధ్ర-కణేకల్లు:** కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక తొలి మహానాడు కడపలో ఏర్పాటు చేయడం, కడప గడ్డపైన మహానాడు సమావేశ సంబరాలు, ఈ మహానాడు సమావేశం చూస్తుంటే ఎన్నికలు అయి ఏడాది అవుతున్న కార్యకర్తల ఉత్సాహం ఏమాత్రం తగ్గలేదని, ఉమ్మడి కడపలో 10స్థానాల్లో ఏడు స్థానాలు గెలిచి సత్తా నిరూపించాము ఈసారి మరింత కష్టపడితే పదికి పది స్థానాలు గెలుస్తామన్న నమ్మకం ఉందని చంద్రబాబు మహానాడులో తెలిపారని, ఒక ప్రాంతీయ పార్టీగా 45 రోజుల్లోనే కోటీ సభ్యత్వాలు నమోదు చేసి రికార్డు సృష్టించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలిపారు, యువతకు పెద్ద పీట, సీనియర్లకు జూనియర్లకు తగిన గౌరవం, పార్టీ కోసం కష్టపడే వారికి ప్రోత్సాహం, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న సూపర్ సిక్స్ అమలు చేస్తామని మహానాడులో చంద్రబాబు తెలిపారని రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు తెలిపారు. ఈ మహానాడు కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులతో పాటు కనేకల్ మండలం కన్వీనర్ లాలెప్ప, క్లస్టర్ ఆనందరాజులు, జయ రామ చౌదరి,శరభన్న గౌడ్ ,బిటి రమేష్ ,చాంద్బాషా, కవిటీ మాబు రైస్ మిల్ చంద్ర, తదితరులు ఈ మహానాడు లో పాల్గొన్నారు.

### మహానాడు సభకు తరలి వెళ్లిన టీడీపీ నాయకులు

**విశాలాంధ్ర-యాడికి:** కడప పట్టణంలో జరుగుతున్న మహానాడు సభకు తాడిపత్రి నియోజకవర్గం ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం యాడికి టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు ఆధ్వర్యంలో యాడికి, మండల కేంద్రంతో పాటు రాయల చెరువు, చందన, పెద్ద పేట,లక్ష్మం పల్లి, వేములపాడు, కొట్టాలపల్లి, పిన్నేపల్లి, బోయరెడ్డి పల్లి, చిక్కేపల్లి,నిట్టూరు, గ్రామాల నుంచి పెద్ద ఎత్తున టిడిపి నాయకులు కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, అభిమానులు, బయల్దేరి వెళ్లారు. వారి కోసం ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి బస్సులను ఏర్పాటు చేసినట్లు మండల కన్వీనర్ రుద్రమ నాయుడు తెలిపారు.టౌన్ ప్రెసిడెంట్ వెలుగొండ్ల ఆదినారాయణ ,బొట్టు శేఖర్,మధురాజు,విశ్వనాథ్, నరసింహ చౌదరి, కోడూరు నీలకంఠారెడ్డి, బద్దల రాముడు, మైనార్టీ అధ్యక్షులు సుభహాన్, మహమ్మదు,రామచంద్ర, పూల తోటరవి, లక్ష్మనాయక్, వేములపాడు రామచంద్రారెడ్డి, బొయిరెడ్డిపల్లి హరి పాల్గొన్నారు.

### యోగక్షేమాలను తెలుసుకున్న మంత్రి

**విశాలాంధ్ర-కూడేరు:** తెలుగుదేశం పార్టీ కడపలో జరుగుతున్న మహానాడు కార్యక్రమానికి ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలము నుండి భారీగా వాహనాలతో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తరలి వెళ్లారు. మహానాడు కార్యక్రమంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, అలాగే అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి కార్యకర్తలతో కలిసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కూడేరు మండలం అరవకూరు గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు మంత్రి పయ్యావుల కేశవ్కలిశారు.

## ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలి

**విశాలాంధ్ర - అనంతపురం :** అనంతపురం నగర పాలక సంస్థ కార్యాలయం ముందు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, డ్వామా పిడి సలీం భాష, డి.ఎం.హెచ్.ఓ డా.ఈబి.దేవి, నగరపాలక సంస్థ ఎస్ఈ చంద్రశేఖర్, ఆయుష్ అధికారులు డా.రామ్ కుమార్, డా.భాస్కర్, యోగా గురువులు కృష్ణవేణి, దివాకర్, గురు రాజా, డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర, ఆయా శాఖల అధికారులు, నగరపాలక సంస్థ సిబ్బంది, ప్రజలు పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ కమిషనర్ మాట్లాడుతూ నగంజె ప్రజలు అందరూ యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలందరూ శరీరాన్ని ఫిట్నెస్ గా ఉంచుకోవాలని, శరీరం ఫిట్నెస్ గా ఉంటే ఎంతటి రోగాలనైనా మన శరీరం తట్టుకుంటుందని, మనమందరం ఆరోగ్యంగా ఉండి మన కుటుంబాన్ని పోషించుకోగల మనో ధైర్యం, సంకల్పం ఇలాంటి యోగాతోనే సాధ్యమవుతుందన్నారు. ప్రజలందరూ తప్పనిసరిగా ఉదయం అరగంటసేపు మన శరీరాన్ని యోగ వైపు మరలించాలన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకోసం, ప్రజలందరి కోసం తమ ప్రాణాలు త్యాగాలు చేయడానికి సంసిద్ధంగా నగరపాలక సంస్థ అధికారులు, పారిశుద్ధ్య మరియు ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికులు ఎల్లవేళలా ఉంటామన్నారు. యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల దేశ ప్రధాని నరేంద్ర మోడీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి, విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్‌కి, ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఆదేశాలు ఇచ్చిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యోగ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, ఆర్ట్స్ కాలేజ్ వివేకానంద యోగా సెంటర్ యోగ గురువు వై.ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు ఆదివాసుల గిరిజనులు హక్కులు హరిస్తున్నాయి

**విశాలాంధ్ర-గుంతకల్లు:** ప్రజలకు రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కును కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని ఓ పి డియర్ రాష్ట్ర కార్యదర్శి అడ్వకేట్ రామ్ కుమార్ తీవ్రంగా మండిపడ్డారు. గుంతకల్ పట్టణంలో గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ ఆధ్వర్యంలో దేశంలో జరుగుతున్న హక్కుల ఉల్లంఘనకు వ్యతిరేకంగా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఓ పి డియర్ రాష్ట్ర కార్యదర్శి రామ్ కుమార్ ,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి సురేష్ హాజరై వారు మాట్లాడుతూ ప్రజలకు కల్పించిన హక్కును కాలరాస్తున్నాయి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల హక్కుల కోసం పోరాడే వారిని కుట్రదారులని మావోయిస్టు పార్టీకి సంబంధాలు ఉన్నాయని సానుభూతిపరులు అని చెబుతూ అడవుల్లో నివసించి గిరిజనులకు సహాయ సహకారాలను అందించాల్సిపోయి వారి పైన దాడులు చేయడం సరైనది కాదని అన్నారు. ఉద్యమకారుల అయితే నేమి మావోయిస్టు పార్టీ ఆదివాసులను ఎక్కడ ఉన్న వారిని పట్టుకొచ్చి కాల్చి చంపడం చాలా దుర్మార్గమైన చర్యక గా మేము భావిస్తున్నామని అన్నారు. ఆ అడవులను ఆదాని ,అంబానీకి కట్టబెట్టాలని బిజెపి ప్రభుత్వం చూస్తుందన్నారు.ప్రొఫెసర్ సాయిబాబా నక్సలైట్ అని జైల్లో పెట్టి హింసించారు. కానీ దేరా బాబాకు మాత్రం బెయిల్ మంజూరు చేశారు అన్నారు. ప్రశ్నించే వారిని జైల్లో వేధిస్తున్నారు చతిస్గడ్ జార్కండ్లో కేంద్ర ప్రభుత్వం నక్సలైట్లను చంపడం జరుగుతుంది .ఆర్టికల్ 25 ప్రకారం స్వేచ్ఛగా బతకాలని ఉంది కానీ ఈ నెల 21వ తేదీన నక్సలైట్లు పేరుతో 27 మందిని చంపడం జరిగింది. పశ్చిమబెంగాల్ లో సింగ్ ను కూడా చంపడం జరిగింది పాకిస్తాన్‌తో చర్చలు జరుపుతున్నారు. నక్సలైట్లతో చర్చలు జరపాలని పేపర్ ప్రకటనలు ఇచ్చినా కూడా నక్సలైట్లతో ఎందుకు చర్చలకు రావడంలేదని కేవలం ఆదివాసులను చంపడానికి పాల్పడుతున్నారని అన్నారు. ఆపరేషన్ కాగర్లో మహిళలు ఎక్కువ మంది చనిపోయినారు వారి బంధువులు కూడా మా శవాలను మాకు ఇవ్వండి అని ఎంత చెప్పుకున్నా కూడా వారికి ఇవ్వలేదు నీ అన్నారు.దీనిపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేసి న్యాయం చేయాలన్నారు. గుంతకల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.జయరాం, జాయింట్ సెక్రెటరీ బి.తిమ్మప్ప, తురకపల్లి రామాంజనేయులు, సత్తార్, ఆంటీస్ రామాంజనేయులు, ఎమ్మార్పీఎస్ నర్సింలు, నారాయణ, లక్ష్మీదేవి, వెంకటేష్, తదితరు పాల్గొన్నారు.

## కంటి వెలుగును ప్రసాదించడమే మా ధ్యేయం

**విశాలాంధ్ర-ధర్మవరం :** ఉచిత కంటి వైద్య చికిత్సలతో పాటు ఆపరేషన్ల ద్వారా పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే మా ధ్యేయం అని రోటరీ క్లబ్ అధ్యక్షులు జయసింహ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని సాంస్కృతిక మండలి లో మే 8వ తేదీన నిర్వహించబడే ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరం యొక్క కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం అధ్యక్షులు జయసింహ, కార్యదర్శి నాగభూషణ, కోశాధికారి సుదర్శన్ గుప్తా మాట్లాడుతూ పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల (వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా) జూన్ 8వ తేదీ ఆదివారం ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ శిబిరం రోటరీ క్లబ్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ శ్రీ సత్య సాయి జిల్లా, శంకరా కంటి ఆసుపత్రి- బెంగళూరు ఆధ్వర్యంలో నిర్వహిస్తామని తెలిపారు. ఉచిత వైద్య చికిత్సలు, ఉచిత ఆపరేషన్లు, ఉచిత రవాణా, ఉచిత వసతి తో పాటు కంటి అద్దాలు కూడా పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ శిబిరమునకు దాతలుగా అన్నపూర్ణ రెడీ మిక్స్ కాంక్రీట్- అనంతపురం వారి దాతృత్వంతో నిర్వహిస్తున్నామని తెలిపారు. కంటి నిపుణుల సలహాలతో కళ్ళలలో ఉచిత లెన్స్ కూడా అమర్చబడినది తెలిపారు. కంటి పరీక్షలు చేయించుకునే వారు ఆధార్ కార్డు లేదా రేషన్ కార్డు లేదా ఓటర్ గుర్తింపు కార్డులతో ఏవైనా రెండు జిరాక్స్ కాపీలు, మూడు ఫోటోలు, సెల్ నెంబర్ చిరునామాతో రావాల్సి ఉంటుందని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలోని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక మండలి వ్యవస్థాపకులు సత్రశాల ప్రసన్నకుమార్, రత్నశేఖర్ రెడ్డి, కొండయ్య, పెద్దారెడ్డి, గట్టు హరినాథ్, కృష్ణమూర్తి, విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

### మహానాడులో భోజన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి

**విశాలాంధ్ర-పెనుకొండ:** మహానాడులో భోజన ఏర్పాట్ల ను, ఆహార పదార్థాల తయారీని జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత గురువారం పరిశీలించారు. మహానాడు మూడో రోజున నిర్వహించే భారీ బహిరంగ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి 5లక్షల మంది టీడీపీ నాయకులు, కార్యకర్తలు తరలొస్తున్నారని, వచ్చే వారి సంఖ్యకు అనుగుణంగా ఆహారాన్ని సిద్ధం చేయాలని నిర్వాహాలకు మంత్రి స్పష్టంచేశారు. గడిచిన రెండ్రోజులు రుచికరమైన ఆహారాన్ని అందించారని అభినందించారు. మూడో రోజు కూడా రుచికరమైన ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. అందరికీ ఆహారం అందేలా చూడాలన్నారు. మంత్రి సవిత వెంట పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మహానాడుకు తరలిన టీడీపీ శ్రేణులు

**విశాలాంధ్ర-పెనుకొండ:** పెనుకొండ నియోజకవర్గం నుంచి గురువారం కడప నందు జరుగుతున్న మహానాడు కార్యక్రమానికి రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి, కడప జిల్లా ఇన్చార్జ్ మంత్రిగా పనిచేస్తున్న సవితమ్మ ఆధ్వర్యంలో పెనుకొండ నియోజకవర్గం నుంచి 200 బస్సులు 100కార్లలో కార్యకర్తలు నాయకులు పెనుకొండ నుంచి కడపకు బయలుదేరి వెళ్లారు. ప్రతి గ్రామం నుంచి కార్యకర్తలు ఉత్సాహంగా బయలుదేరి మహానాడు జరుగుతున్న ప్రదేశంకి వెళ్ళగానే రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, కార్యకర్తలందరని ఆప్యాయతగా పలకరించి అందరిని మహానాడు సభలోకి చేర్చారు, నియోజకవర్గంలో నుంచి వెళ్లిన కార్యకర్త తమ నాయకత్వం వర్ధిల్లాలని ఫ్లెక్సీలతో మరియు ప్లేకారులతో సభను దద్దరింపజేసే నినాదాలు చేశారు.

### మంత్రి కుమారుని జన్మదిన వేడుకలు

అన్న క్యాంటీన్లో ఉచితంగా అన్నదానం..

**విశాలాంధ్ర-పెనుకొండ:** పట్టణంలో గురువారం బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖా మంత్రి సవితమ్మ,వెంకటేశ్వరరావు కుమారుడు జగదీష్ సాయి యొక్క జన్మదినం సందర్భంగా పెనుకొండ కార్యాలయంలో పట్టణ టిడిపి నాయకులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంచి జన్మదిన వేడుకలు జరుపుకొన్నారు. అనంతరం అన్న క్యాంటీన్ నందు పేదలకు ఉచితంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. జగదీష్ సాయి కడప మహానాడులో ఉన్నందున మంత్రుల అనగాని సత్యప్రసాద్, హోం మంత్రి వంగలపూడి అనిత ఇతరుల మంత్రులు జగదీష్ సాయికి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు.

### మాజీ సీఎంకు వివాహానికి రావాలంటూ ఆహ్వానం

**విశాలాంధ్ర-యాడికి:** యాడికి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ఉమాదేవి బొంబాయి రమేష్ నాయుడు (ఎంపీపీ) వారి ఇంట వివాహ వేడుకకు గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తాడేపల్లిలోని వారి నివాసం వెళ్లి ఆహ్వానించారు. అనంతరం పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి వివాహ వేడుకలకు ఆహ్వానించారు.

### మహానాడుకు తరలిన టీడీపీ శ్రేణులు

**విశాలాంధ్ర-కదిరి :** కదిరి నియోజకవర్గంలోని ఆరు మండల, గ్రామాల నుండి గురువారం కడపలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.నియోజకవర్గం నుంచి ఐదు మండల వాహనాలల్లో కార్యకర్తలు నాయకులు జై టీడీపీ జై కందికుంట అంటూ నినాదాలు చేసుకుంటూ వెళ్లారు. వైస్ఆర్ జిల్లా వేంపల్లి సమీపంలో రుచికరమైన భోజనాలు ఏర్పాటు చేశారు. కదిరి అంటే కందికుంట అనే విదంగా మహానాడు జరుగుతున్న ప్రాంతంలోకి వెళ్ళగానే నియోజకవర్గంలో నుంచి వెళ్లిన కార్యకర్త సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లాలి ప్లకార్డు లతో పాల్గొన్నారు.

### మహానాడుకు తరలిన తెలుగు తమ్ముళ్లు

**విశాలాంధ్ర-బుక్కపట్నం:** మహానాడుకు మండల వ్యాప్తంగా తెలుగు తమ్ముళ్లు భారీగా తరలి వెళ్లారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నిర్వహిస్తున్న మహానాడు కావడంతో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి పంచాయతీ నుంచి భారీగా రెట్టించిన ఉత్సాహంతో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు మహానాడు తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో మండల కన్వీనర్ మలిరెడ్డి, నాయకులు గంగాధర్, వెంకట రాముడు, ఎర్ర కేసి, బూత్ కన్వీనర్లు, స్టోర్ డీలర్లు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు నాయకులు తరలి వెళ్లారు

### మహానాడుకు తరలిన టీడీపీ శ్రేణులు

**విశాలాంధ్ర-గోరంట్ల:** కడపలో మూడు రోజులుగా భారీగా జరుగు తున్న మహానాడు కార్యక్రమానికి రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖా మంత్రి ఎస్ సవితమ్మ ఆధ్వర్యంలో పెనుకొండ నుంచి భారీ ఎత్తున తెలుగుదేశం పార్టి నాయకులు కార్యకర్తలు బయలు దేరివెళ్ళారు, కడప లో జరుగుతున్న 44వ మహానాడు సందర్భంగా పెనుకొండ నుండి కడపకు నియోజకవర్గ వ్యాప్తంగా ఐదు మండలాల నుండి 170 బస్సులు మరియు 50 కార్లలో మంత్రి సవితమ్మ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పెనుకొండ నుంచి గోరంట్లకు చేరుకున్నారు,అనంతరం గోరంట్ల లోని కదిరి రోడ్డులో గల జీనవాండ్లపల్లి గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన అల్పాహారం(టిఫిన్ )చేశారు,అనంతరం కడపకు భారీ ర్యాలీ తో చంద్ర బాబు జిందాబాద్, సవితమ్మ జిందాబాద్ అంటూ ర్యాలీగా బస్సులలో మహానాడుకు తరలి వెళ్లారు, ఈ సందర్భంగా గోరంట్ల మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, నిమ్మల శ్రీధర్,ఉత్తమ రెడ్డి,మాజీ సర్పంచ్ నరేష్ కుమార్, మాజీ మండల కన్వీనర్ సోమశేఖర్,పెనుకొండ శ్రీనివాసులు,బాబుల్ రెడ్డి ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఏరాట్లు చేశారు, అలాగే ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా సీఐ బోయ శేఖర్ బందోబస్తు నిర్వహించారు.

### మహానాడుకు తరలిన టీడీపీ శ్రేణులు

**విశాలాంధ్ర-చిలమత్తూరు:** హిందూపురం నియోజకవర్గం నుంచి గురువారం కడపలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి ఎమ్మెల్యే బాలయ్య ఆదేశాల మేరకు మండల కన్వీనర్ రంగారెడ్డి, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్ ఆధ్వర్యంలో బస్సులు, కార్లలో కార్యకర్తలు నాయకులు చిలమత్తూర్ నుంచి కడపకు బయలుదేరి వెళ్లారు ,అందరికీ పాలసముద్రం క్రాస్ వద్ద అల్పాహారం ఏర్పాటు చేశారు, ప్రతి గ్రామం నుంచి కార్యకర్తలు ఉత్సాహంగా బయలుదేరి మహానాడు జరుగుతున్న ప్రదేశం కి వెళ్ళగానే జై బాలయ్య అంటూ నినాదాలతో మహానాడు సభ లోకి చేరారు చిలమత్తూర్ నుంచి వెళ్లిన నాయకులు బాలకృష్ణ నాయకత్వం వర్ధిల్లాలని ఫ్లెక్సీలతో మరియు ఫ్లే కార్డులతో సభ లో హోరెత్తించారు.